ర్యాలి మీదుగా ట్రాఫిక్ మళ్లింపు

ప్రజాశక్తి - ఆత్రేయపురం
మండలంలోని వాడపల్లి కొత్త వంతెన వద్ద మక్తేశ్వరం కాలువలో నిర్మిస్తున్న సైఫాన్ నిర్మాణ పనుల నేపథ్యంలో ఆదివారం ఆర్అండ్బి రోడ్డును తొలగించారు. దీంతో రావుల పాలెం నుంచి బొబ్బర్లంక, వాడపల్లి వెంకన్న ఆలయానికి వెళ్లే వాహనాలను ఊబలంక సాయిబాబా గుడి వద్ద నుంచి ర్యాలి వంతెన వద్ద నుంచి నేరుగా లొల్ల మీదుగా వాహనాలను మళ్లిస్తున్నట్లు ఎస్ఐ ఎస్ రాము ఆదివారం తెలిపారు. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామిఆలయానికి వెళ్లే ప్రయాణికులు ఈ రోడ్డు మీదుగా వాడపల్లి చేరుకోవాలని ఎస్ఐ తెలియజేశారు. ప్రయాణికులు సహకరించాలని ఆయన కోరారు.

ఆర్అండ్బి రోడ్డును తొలగిస్తున్న జెసిబిలు

కానరాని వాన చినుకు..

- కనిపించని రుతుపవనాల జాడ
- భగ్గుమంటున్న భానుడు
- వర్షాల అనిశ్చితితో రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి
వరుణుడు ముఖం చాటేశాడు. గత నెల చివరిలో కురిసిన ముందస్తు వర్షాలు జిల్లాలోని రైతుల్లో ఆశలు రేకెత్తించాయి. మరో వైపు డెల్టా రైతులకు ఈ నెల 1న కాల్వలకు సైతం నీరు వదలడంతో విత్తనాలు వేసేందుకు సిద్ధమయ్యారు. చినుకు జాడలేక మెట్ట రైతులు ఎదురు చూస్తున్నారు. వారం రోజులుగా వర్షాలు లేక పోవడం, ఎండలు మండిపోవడంతో నిరాశ నెల కొంది. గరిష్ట ఉష్ణోగ్రతలు 36 నుంచి 40 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. నైరుతి రుతుపవనాలు ముందస్తుగా వస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసినప్పటికీ, ఈ నెలలో చిరుజల్లులకే పరిమితం వుతుండడం రైతులను కలవరపెడుతోంది. గత నెల 23 నుంచి 30 వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవడంతో జిల్లాలో సగటున 86 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ వర్షాలతో వాతావ రణం చల్లబడడంతో రైతులు పొలంబాట పట్టారు. గత ఖరీఫ్, రబీ పంటల మొదళ్లను ఏరివేసి, దుక్కులు సిద్ధం చేసుకున్నారు. తాజాగా ఖరీఫ్ సాగు పనులు ముమ్మరం చేయడానికి సన్న ద్ధమయ్యారు. అయితే, ఈ నెలలో వాతావరణం ఒక్కసారిగా మారడంతో ఉదయం ఎండలు మండి పోతుండగా, సాయంత్రం మబ్బులు కమ్మినా వర్షా లు కురవకపోవడంతో రైతులు ఆందోళన చెందుతు న్నారు.

వర్షాలు ఆలస్యం..

జూన్ మొదటి వారం నుంచి ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావాల్సి ఉంది. రుతుపవనాల రాకతో తొలకరి వర్షాలు కురిస్తే పంట విత్తనాలు వేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. జిల్లాలో వరి పంట ప్రధానంగా సాగవుతోంది సాధారణంగా జూన్ చివరి నుంచి జులై చివరి వరకు విత్తనాలు వేయగా, జులైలో వరి నారు పోసి, ఆగస్టు చివరి వరకు నాట్లు వేస్తారు. అయితే, గతంలో వర్షాలు ఆలస్యం కావడంతో పంట దిగుబడులు ఆలస్యమై, రబీ సీజన్ కూడా వెనుకబడి, ఆకాల వర్షాలతో నష్టాలు చవిచూశారు. ఈ ఏడాది ముందస్తు వర్షాలతో జూన్లోనే వరి నాట్లు పూర్తి చేయాలని రైతులు ఆశించారు. కానీ, వర్షాలు ఆగిపోవడంతో ఈ ఆశలు నిరాశగా మారాయి.

11న ఏరువాక పౌర్ణమి

ఈ నెల 11 బుధవారం ఏరువాక పౌర్ణమి ప్రారంభమవుతుంది. ఈ పౌర్ణమి తరువాత తొలకరి చినుకుల ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ సమయంలో రైతులు సాగు పనులను ముమ్మరం చేస్తారు. అయితే, ఈ నెలలో వర్షాలు చిరుజల్లులకే పరిమితమవడంతో, వాగులు, వంకలు పొంగి ప్రవహించే పరిస్థితి లేదు. రెండు లేదా మూడు భారీ వర్షాల కోసం రైతులు ఎదురుచూస్తు న్నారు. ఈ వారంలో వర్షాలు కురిస్తే విత్తనాలు వేసే అవకాశం ఉంటుందని ఆశిస్తున్నారు. లేకపోతే, ముందస్తు సాగు సాధ్యం కాక, గత సంవత్సరం లాగానే పంటలు ఆలస్యమవుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఇంపిసెట్లో మెరిసిన విద్యా కుసుమం

అకీరానందకు మూడో ర్యాంకు

ప్రజాశక్తి - ఆలమూరు
ఏపి ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి ఇఏపిసెట్) ప్రవేశ పరీక్ష ఫలితాలు ఆదివారం వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో చొప్పెల్లకు చెందిన దేగల అకీరానంద వినయ్ మల్లేష్ కుమార్ రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించాడు. విజయవాడ గోశాల శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ బైపిసి అభ్యసిస్తున్న అకీరానంద రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించడం పట్ల అతని తల్లిదండ్రులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అకీరానంద తండ్రి శివప్రసాద్ స్థానికంగా మినీ రైస్ మిల్లు నడుపుతుండగా తల్లి వెంకట లక్ష్మి గృహిణిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అన్న శేఖర్ ఐఐటి వారణాసిలో బిటెక్ చదువుతున్నాడు. సోదరి శ్రీదేవి విట్లో ఇంటిగ్రేటెడ్ ఎంటెక్ చదువుతున్నారు. నీట్ లో మంచి ర్యాంకు సాధించి కార్డియాలజిస్ట్గా సేవలు అందించడమే తన లక్ష్యమని అకీరానంద తెలిపాడు.

దేగల అకీరానంద

నేడు ప్రతిభా పురస్కారాల అందజేత

ప్రజాశక్తి - అమలాపురం
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా యంత్రాంగం విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'షైనింగ్ స్టార్' కార్యక్రమం జూన్ 9, 2025 సోమవారం ఉదయం 10 గంటలకు అమలాపురం లోని సత్యనారాయణ గార్డెన్స్ లో నిర్వహిస్తారని జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో 2025 విద్యా సంవత్సరానికి గాను జిల్లా లో పదవ తరగతి ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించనున్నారనిఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు తదితరులు హాజరవుతారనీ డిఇఒ షేక్ సలీం భాష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రతిభా పురస్కారాలకు ఆరుగురు ఎంపిక

ముమ్మిడివరం: పది పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి షైనింగ్ స్టార్(ప్రతిభ పురస్కారాలు) కలెక్టర్ చేతులు మీదుగా అందుకొనున్నారని ఎంఇఒ లు గౌరీ శంకర్, ఉదయ భాస్కర్ లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని 2024 - 2025 విద్యా సంవత్సరానికి గాను పది పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 6 గురు విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. వీరిలో శ్రీ బాలాజీ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు ఇద్దరు, రవీంద్ర పబ్లిక్ స్కూల్కి చెందిన ఒకరు, భాష్యం స్కూల్ కి చెందిన ఒకరు ప్రతిభ పురస్కారానికి ఎంపికయ్యారు. అలాగే జిల్లా వ్యాప్తంగా 142 మంది విద్యార్థులు ప్రతిభా పురస్కారాలకు ఎంపికయ్యారని, ఈ ప్రతిభ పురస్కారాలు సోమవారం అమలాపురం కలెక్టరేట్ సమీపంలోని సత్యనారాయణ గార్డెన్ ఫంక్షన్ హాలులో నిర్వహించే కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి చేతులు మీదుగా ప్రతిభా పురస్కారాలు అందజేస్తారన్నారు.

గ్రామాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - మండపేట
గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. రాయవరం మండలం చెల్లూరులో రూ.70 లక్షలతో సిసి రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వేగుళ్ల మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్లకు పూర్వ వైభవం తెచ్చేలా సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు శ్రీకారం చుట్టార న్నారు. రూ.వేల కోట్ల నిధులతో గోతులు పూడ్చడం, మరమ్మతులతో పాటు నూతన రోడ్ల నిర్మాణం చేస్తున్నారన్నారు. తొలుత ఎంఎల్ఎ వేగుళ్లకు గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు చంద్రు రాజు, రామచంద్రాపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి, మండల అధ్యక్షులు కొప్పిశెట్టి మాధవరావు, సతీష్ రెడ్డి, అమలాపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు వైఆర్కె.పరమహంస, మాజీ సర్పంచ్ లు నూని ఏసుబాబు, నూని శ్రీదేవి, మోరంపూడి రాజ్ కుమార్, ఎంపిటిసి గొల్లపల్లి అనురాధ,తదితరులు పాల్గొన్నారు.

చెల్లూరులో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ వేగుళ్ల

రెండో రోజు ముగిసిన డిఎస్సి పరీక్షలు

ప్రజాశక్తి- అమలాపురం
జిల్లాలో జూన్ 8వ తేదీ ఆదివారం డిఎస్సి-2025 పరీక్షలు శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరిగాయని డిఇఒ షేక్ సలీం బాషా తెలిపారు రెండు పరీక్షా కేంద్రాల్లో రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరిగాయన్నారు. డిఇఒ తెలిపిన వివరాల మేరకు మొదటి షిఫ్ట్ (ఉదయం) బివిసి ఇంజినీరింగ్ కళాశాల, బట్లపాలెంలో 160 మంది అభ్యర్థులకు కేటాయింపు చేయగా 159 మంది హాజరు కాగా 1 గైర్హాజరు అయ్యారని అన్నారు. శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాల చెయ్యేరు నందు 160 మంది విద్యార్థులకు కేటాయింపు కాగా 156 హాజరయ్యారని నలుగురు గైర్హాజరు అయ్యారని అన్నారు. .రెండవ షిఫ్ట్ (మధ్యాహ్నం) బివిసి ఇంజనీరింగ్ కళాశాల బట్లపాలెంలో 160 మంది అభ్యర్థులకు కేటాయింపు కాగా 138 మంది హాజరయ్యారని, 22 గైర్హాజరు అయ్యారని అన్నారు. శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల చెయ్యేరులో 160 మంది అభ్యర్థులకు కేటాయింపు కాగా 132 మంది హాజరయ్యారని 28మంది గైర్హాజరని డిఇఒ తెలిపారు.

నేడు యథావిధిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి - అమలాపురం
స్థానిక కలెక్టరేట్లో గోదావరి భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఈ నెల 9వ తేదీ సోమ వారం ఉదయం 10 గంటల నుంచి యథావిధిగా నిర్వహిస్తారని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు 1100 కాల్ సెంటర్ ద్వారా తమ ఫిర్యాదుల పరిష్కార స్థితిని తెలుసుకోవచ్చునన్నారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే అడగ వచ్చునన్నారు. కొత్త ఫిర్యాదులు కూడా నమోదు చేయవచ్చునన్నారు. అర్జీదారుల వద్ద నుంచి వినతులను స్వీకరించి వారి యొక్క సమస్యలను ప్రజా సమస్యల పరిష్కార వేదిక యందు నమోదు చేస్తూ వారి సమస్యలకు పరిష్కారం తెలియజేస్తారన్నారు. ప్రజా సౌకర్యార్థం ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక మూడు రెవెన్యూ డివిజన్లు 22 మండల కేంద్రాలు, 4 మున్సిపల్ కార్యాలయాలలో కూడా ఈ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. అర్జీదారులు ఆయా స్థాయి లలో తమ సమ స్యలను నమోదు చేసుకొని పరిష్కారం పొందు దిశగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

కలుపు మందు పిచికారీ చేయిస్తున్న గోపాలస్వామి

పంట కాలువ గట్ల పరిశుభ్రతకు చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు
వివిధ నీటి సంఘాల పరిధిలోని పంట కాలువ గట్ల పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు మెర్ల గోపాలస్వామి అన్నారు. మండలంలోని చొప్పెల్ల నుంచి గుమ్మిలేరు వరకు విస్తరించిన పంటకాలువ ఇరువైపు గట్ల మీద ఉన్న పిచ్చి మొక్కల నివారణకు ఆయన ఆధ్వర్యంలో ఆదివారం కలుపు మందు పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివారు ప్రాంతం రైతులకు సాగునీరు అందించే క్రమంలో అడ్డు తగులుతున్న పనికిరాని మొక్కల నివారణకు చర్యలు చేపట్టా మన్నారు. ఈ మేరకు పలువురు కూలీలను ఏర్పాటు చేసి, పంట కాలువకు ఇరువైపులా గడ్డి మందు పిచికారీ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే కాలువలోని చెత్తకూడలను తొలగించేందుకు ప్రత్యేకంగా శ్రమిస్తున్నామని అన్నారు. ఈ చర్యల వల్ల సాగునీటి అడ్డంకులు తొలగి ప్రవాహం యథావిధిగా కొనసాగనున్నట్లు ఆయన తెలిపారు. ఈ శుభ్రత పనులపై గ్రామస్తులతో పాటుగా సాగు రైతులంతా హర్షం వ్యక్తం చేస్తూ డిసి అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామికి అభినందనలు తెలియజేశారు.

సూర్యఘర్ పథకాన్ని వినియోగించుకోవాలి

- ఎస్ఇ రాజబాబు
- పాడైన విద్యుత్ టవర్లు పరిశీలన

ప్రజాశక్తి - రామచంద్రపురం
విద్యుత్ వినియోగ దారులందరూ కేంద్ర ప్రభుత్వం యొక్క పిఎం సూర్యఘర్ పథకాన్ని వినియోగించుకోవాలని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్ సిద్దెల రాజబాబు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో పాడైన విద్యుత్ టవర్లను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పాడైన డబుల్ సర్క్యూట్ 132 కెవి విద్యుత్ టవర్ల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. రామచంద్రపురం లో 132 కెవి లైన్ పరిశీలించిన అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామచంద్రపురం విద్యుత్ ఉపకేంద్రం నుంచి 132 కెవి ముమ్మిడివరం, కొత్తపేట, రాజోలు, అమలాపురం విద్యుత్ ఉపకేంద్రం వరకు మొత్తం 30 పాడైన డబుల్ సర్క్యూట్ విద్యుత్ టవర్లలో 25 కొత్త టవర్లను ఏర్పాటు చేశామన్నారు. మిగిలిన 5 టవర్లను మార్చే నిమిత్తం , ఆ సమయం లో విద్యుత్ అంతరాయాలు తగ్గించడానికి గల సాధ్య సాధ్యా లను డిస్కమ్, ఎపి ట్రాన్స్కో ఇంజినీర్లతో సమీక్ష సమావేశంలో ఆయన చర్చించారు. గృహ విద్యుత్ వినియోగదారులందరికీ అధిక లోడ్ను క్రమబద్ధీకరించుట కొరకు ప్రవేశపెట్టిన స్వయం ప్రాతిపదికిన అధిక లోడ్ క్రమబద్ధీకరణ పథకం ఈ నెల 30న ముగుస్తున్నందున గృహ విద్యుత్ వినియోగదా రులంతా ఈ పథకంను వినియోగించు కోవలసిందిగా సూచించారు. కపిలేశ్వరపురం మండలంలో విద్యుత్ అంతరాయాలను తగ్గించేందుకు మండపేట ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు విద్యుత్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారన్నారు. ఈ సమావేశంలో కపిలేశ్వర పురం మండలం లో విద్యుత్ అంతరాయం తగ్గించుట కొరకు కొత్త విద్యుత్ సబ్స్టేషన్ టేకి గ్రామంలో అత్య వసరంగా ఏర్పాటుచేయాలని ఎంఎల్ఎ ఆదేశించారని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో సూపెరింటెండింగ్ ఇంజినీర్ సిద్దెల రాజబాబుతో పాటు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.రత్నాలరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.మురళీమోహన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడుతున్న ఎస్ఇ

ప్రమాదం అంచున ప్రయాణం

రోడ్డు కుంగడంతో విరిగిపోయిన విద్యుత్ స్తంభం

ఎర్ర పోతవరం వద్ద కుంగిన యానాం రోడ్డు

ప్రజాశక్తి - రామచంద్రపురం
నియోజకవర్గంలో నిత్యం రద్దీగా ఉన్న రోడ్లలో ద్రాక్షారామం- యానాం రోడ్డు ముఖ్యమైనది. ఈ రోడ్డు 24 గంటలు రద్దీగా ఉంటుంది. ఇటీవల ఈ రోడ్డు పై పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ద్రాక్షారామం నుంచి యానాం 28 కిలోమీటర్ల పొడవు ఉండే ఈ రోడ్డు పలుచోట్ల పాడయింది. ముఖ్యంగా ఎర్ర పోతవరం వద్ద రోడ్డు సుమారు పది మీటర్లు కాలువలోకి కుంగిపోయింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలు వల్ల రోడ్డు కుంగిపోగా ఇక్కడ విద్యుత్ స్తంభం కూడా కాలు వైపు పడిపోయింది. అదేవిధంగా ఈ రోడ్డు గొప్పి రేవు వంతెన వరకు అస్తవ్యస్తంగా ఉంది. ఈ రోడ్డుపై రాత్రి సమయంలో పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎర్ర పోతవరం లాకుల వద్ద మరింత ప్రమాదంగా ఉండటం అధికంగా ప్రమాదాలు ఈ ప్రాంతంలోనే నమోదవు తున్నాయి. గతంలో పెద్దపెద్ద వాహనాలు ఇక్కడే బోల్తా కొడుతూ పలువురు యువకులు మరణించారు. ఈ రోడ్డును పూర్తిగా వెడల్పు చేసి ఆధునీకరించాలని రోడ్డు ప్రమాదాలు నివారించాలని, కుంగిపోయిన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని, ద్రాక్షారామ, ఎర్ర పోతవరం, బాలాంతరం, కుయ్యేరు, కోలంక, ఇంజరం గ్రామాల ప్రజలు ప్రయాణికులు, రహదారి భవనాల శాఖ అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు.

ఎర్ర పోతవరం వద్ద కుంగిన మెయిన్ రోడ్డు

జులై 7న ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం

విజయవంతం చేయాలని నాయకుల పిలుపు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం
జూలై 7న ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని వాడవాడలా ఘనంగా నిర్వహిఀచాలని ఎంఆర్పిఎస్ సమావేశం కోరింది. నంగవరంలో ఆదివారం ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు సత్తాల దుర్గారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణకు పద్మశ్రీ అవార్డు ఇవ్వడం పట్ల సమావేశం హర్షం వ్యక్తం చేసింది. ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఎంఆర్పిఎస్, ఎంఎస్ఎఫ్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఎంఆర్ పిఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా వంగలపూడి చిన్నారావు, ఉపాధ్యక్షులుగా సవరపు నందు, దార్ల రమణ, దిగుమర్తి రాజేష్, ప్రధాన కార్యదర్శిగా వేపాటి సురేష్, కార్యదర్శిగా వంగలపూడి ప్రవీణ్, సహాయ కార్యదర్శిగా సత్తాల నాగరాజు కోశాధికారిగా లంక నవీన్లను నియమించారు. అలాగే ఎంఎస్ఎఫ్ కమిటీ అధ్యక్షులుగా వంగల పూడి రమేష్, ప్రధాన కార్యదర్శిగా ఈతకోట కిషోర్ బాబు, ఉపాధ్యక్షులుగా సవరపు కిషోర్, వంగలపూడి రవి, ప్రధాన కార్యదర్శిగా వంగల పూడి ఏసు రాజు, కోశాధికారిగా వంగలపూడి కుమార్ రాజా లను కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశం లో జిల్లా ఇన్ఛార్జ్ డాక్టర్ సామ్రాట్, కెబి.మధు, ఇన్ఛార్జ్ డాన్ సూరి భైరవమూర్తి, పలి రాంబాబు ఆకుమర్తి మోహన్,లంక రామకృష్ణ, ఆకుమర్తి రమేష్, చుట్టు గుళ్ల సత్తిబాబు,లక్ష్మణ రావు, చాట్ల దుర్గారావు, సవరపురాజు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలని కోరుతున్న నాయకులు

నేడు ద్రాక్షారామంలో యోగా కార్యక్రమం

ప్రజాశక్తి - అమలాపురం
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జూన్ 9న సోమవారం ఉదయం 7 గంటలకు పురాతన శైవ క్షేత్రమైన ద్రాక్షారామం ఆలయ ప్రాంగణంలో విస్తృత స్థాయిలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించను న్నారు. జిల్లా ప్రజల్లో ఆరోగ్యపరమైన చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా, యోగా యొక్క ప్రాముఖ్యతను విశదపరచే దిశగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. విద్యార్థులు, యువత, మహిళా సంఘాల సభ్యులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, వివిధ యోగా సంస్థల ప్రతినిధులు, వాలంటీర్లు ఈ కార్యక్రమం పాల్గొంటారు. ఆదివారం కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదని.. శరీరం, మనస్సు, ఆత్మను సమన్వయపరచే జీవనశైలి అని పేర్కొన్నారు .నేటి వేగవంతమైన జీవన శైలిలో ఒత్తిడితో పోరాడే వారికి యోగా ఒక సుస్థిర మార్గమున్నారు .ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 'యోగాంధ్ర 2025' అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా యోగా చైతన్యాన్ని సమగ్రంగా విస్తరిస్తోందన్నారు. ద్రాక్షారామం వంటి పవిత్ర క్షేత్రంలో యోగా నిర్వహించడం వల్ల ప్రజల్లో ఆరోగ్యం పట్ల ఆసక్తి పెరగడమే కాక, భారత సాంప్రదాయానికి గౌరవం చేకూరుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ యోగా కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

భీమేశ్వస్వామిని దర్శించుకున్న మద్రాస్ హైకోర్టు జడ్జి

ప్రజాశక్తి - రామచంద్రపురం
మద్రాస్ హైకోర్టు జడ్జి ఎన్.మాలా ద్రాక్షారామం భీమేశ్వర స్వామిని దర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు. ఆమెకు దేవాలయ సహాయ కమిషనర్ కార్యనిర్వాహణాధికారి అల్లు వెంకట దుర్గా భవాని, అర్చకులు ఆలయ మర్యాదలతో మద్రాస్ హైకోర్టు జడ్జికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం కోటిపల్లిలోని సోమేశ్వర స్వామి దేవస్థానంలో ఛాయా సోమేశ్వర స్వామి, రాజేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న వేద పండితులు ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఆలయ ఇఒ జె భీమశంకర్ రావు, అర్చకులు స్వాగతం పలికారు.

కార్టూన్ 'నిజం'



మండాలమ్మపేట దళితవాడకు విద్యుత్ సమస్య

ఏడాదిగా లో వోల్టేజ్ తో సతమతమవుతున్న 40 ఇళ్లు

ప్రజాశక్తి - రామచంద్రపురం
ద్రాక్షారామ గ్రామపంచాయతీ పరిధిలో గల మండాలమ్మ పేటలోని దళితవాడకు గత ఏడాదికాలంగా లో వోల్టేజ్ సమస్య ఏర్పడింది. దీంతో రాత్రి అయితే చాలు గ్రామస్తులు చిమ్మ చీకట్లో ఉండవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లో వోల్టేజ్ సమస్య వల్ల వీధిలైట్లు వెలగడం లేదని దీని తోడు ఇంట్లోనూ లైట్లు వెలగక, ఫ్యాన్లు తిరగక సతమతమవుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై విద్యుత్ శాఖ అధికారులకు, రాజకీయ నాయకులకు ఎన్నిసార్లు చెప్పిన ఫలితం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 40 ఇళ్లకు పూర్తిగా విద్యుత్ సమస్య ఏర్పడిందని ఇప్పటికైనా అధికారులు రాజకీయ నాయకులు స్పందించి మండలం పేటలో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మండాలమ్మపేటలోని దళితవాడ

ఏడాది నుంచి పరిష్కారం కాని సమస్య

మండాలమ్మపేట దళితవాడలో ఏడాదిగా విద్యుత్ సమస్య ఉందని గ్రామ వార్డు సభ్యుడు కాలకురస ఏడుకొండలు 'ప్రజాశక్తి'కి తెలిపారు. దీనిపై అనేక సార్లు విద్యుత్ శాఖ అధికారులకు తెలియ జేశామని అయినప్పటికీ ఫలితం లేదన్నారు. రాత్రి సమయంలో లో వోల్టేజ్ వల్ల గ్రామస్తులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. దీనిపై వెంటనే విద్యుత్ శాఖ అధికారులు సమస్య పరిష్కారం కషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

త్వరలో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తాం: విద్యుత్ శాఖ ఎఇ రమణ

ద్రాక్షారామం గ్రామపంచాయతీ పరిధిలోని మండాలమ్మ పేట దళిత వాడలో లోవెల్టేజ్ సమస్యపై విద్యుత్ శాఖ ఎఇ రమణను వివరణ కోరగా గ్రామంలో సమస్య తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనికి ఎస్టిమేట్లు తయారుచేసి కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తామని ఆయన ప్రజాశక్తికి తెలిపారు. అయితే గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని గ్రామస్తులు చూపించాలని ఆయన తెలిపారు. ట్రాన్స్పార్మర్ ఏర్పాటుచేస్తే లో వోల్టేజ్ సమస్య పరిష్కారం అవుతుందని రమణ వివరించారు.

ద్రాక్షారామంలోని మండాలమ్మపేట వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ ఇదే

నేరాలు ఘోరాలు

కోడి పందేలపై దాడి ఐదుగురు అరెస్ట్

ప్రజాశక్తి - సీతానగరం

రఘుదేవపురంలో కోడిపందేలు ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు. కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు రఘుదేవపురంలో ఒక ఇటుక బట్టీ వద్ద దాడులు చేశారు. కోడిపందాలు ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేశారు. వారి నుంచి రెండు కోడి పుంజులు, రెండు కోడి కత్తులు, రూ.1,200 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు మోదు చేశామని హెడ్ కానిస్టేబుల్ రేలంగి శ్రీనివాస్ తెలిపారు.

వ్యవసాయ కూలీకి పాము కాటు

ప్రజాశక్తి - గోపాలపురం

చెరకు తోటలో పని చేస్తున్న వ్యవసాయ కూలీ చీరల వెంకటేశ్వరరావు పాముకాటుకు గురయ్యాడు. ప్రస్తుతం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వైద్యం పొందుతున్నాడు. వేగేశ్వరపురం గ్రామానికి చెందిన చీర్ల వెంకటేశ్వరరావు మరి కొంతమందితో కలిసి గోపాలపురంలో ఓ రైతుకు చెందిన చెరకు తోటలో పనరికి ఆదివారం వెళ్లాడు. ఈ సమయంలో ఆయన కాలిపై తాచుపాము కాటేసింది.వెంటనే తోటి కూలీలు గమనించి గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. డాక్టర్ హేమకుమార్ వైద్యం అందించారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన తెలిపారు.

రేషన్ బియ్యం లారీ స్వాధీనం

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరం జాతీయ రహదారి బిపిసిఎల్ పెట్రోల్ బంక్ సమీపంలోని లారీలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పౌర సరఫరాల శాఖ అధికారులు శనివారం రాత్రి పట్టుకున్నారు. లారీ బియ్యాన్ని సీజ్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. దీనిపై మండలం పౌర సరఫరాల అధికారి బాపిరాజు తెలిపిన వివరాల ప్రకారం. అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారని సమాచారం రావడంతో అధికారులు తనిఖీలు చేపట్టారు. పెట్రోల్ బంక్ సమీపంలో బియ్యం ఉన్న లారీని ఆపారు. దీంతో లారీ డ్రైవర్ పరారైనాడని తెలిపారు. లారీలో రూ.12.50లక్షల విలువైన రేషన్ బియ్యం పట్టుకున్నామన్నారు. లారీని సీజ్ చేశామని తెలిపారు.

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం కలవలపల్లికి చెందిన మారిశెట్టి దుర్గాభవాని(24) శనివారం మనస్తాపానికి గురై ఆత్మ హత్య చేసుకుంది. దుర్గాభవాని శనివారం బయటకు వెళ్లి ఆలస్యంగా వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు మందలించారు. దీంతో మనస్థాపానికి గురై ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దుర్గ భవాని భర్త ప్రస్తుతం అబుదాబిలో ఉంటున్నారు. ఆమెకు మూడేళ్ల కుమారుడు ఉన్నారు. ఆమె తండ్రి తంతా శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎఎస్ఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

పట్టణంలోని సాయిబాబా గుడి వెనుక పేకాట శిబిరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో పేకాడుతున్న ఏడుగురిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుంచి రూ.1,720 నగదు స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

టిడిపి మండల అధ్యక్షుడు సత్తిబాబుకు సన్మానం

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలోని కండ్రిక పేటకు చెందిన నాయకులు, పలువురు మహిళలు టిడిపి మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబును ఆదివారం ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సామాన్యుల కోసం సత్తిబాబు చేస్తున్న సేవలను వారంతా కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేతలు ఈదల రాంబాబు, వంటిపల్లి సతీష్, ఈదల నల్ల బాబు, కేతా రాంబాబు, చీపురుపల్లి గణేష్, నెల్లి చిన్న, శాలి సత్యనారాయణ, వాసంశెట్టి రాముడు, చిత్తూరు శివ, గుత్తుల రవికిరణ్, కోసెట్టి సుబ్రహ్మణ్యం, గుత్తుల కొండ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్లంలో ఉన్న ధాన్యం రాసులు పరిశీలిస్తున్న సర్పంచ్ మహాలక్ష్మి

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ప్రయోజనమేది !

ప్రజాశక్తి - పి.గన్నవరం

ప్రభుత్వమే రైతు సేవా కేంద్రాల ద్వారా నేరుగా ధాన్యం కొనుగోలు చేయాలని బెల్లంపూడి సర్పంచ్ బండి మహాలక్ష్మి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్ ధాన్యం కొనుగోలుపై చర్యలు తీసుకోమని పౌరసరఫరా శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బెల్లంపూడి లో రైతుల నిల్వ ధాన్యం రాశులను చూసి కొనుగోలుకు టార్గెట్ ఇవ్వలేదని ఓపెన్ మార్కెట్లో నేరుగా అమ్ముకోమని జిల్లా పౌరసరఫరా అధికారులు రాతపూర్వకం లెటర్ ద్వారా ఉచిత సలహా ఇచ్చి వెళ్లారని ఇదేనా పరిష్కార వేదిక ప్రయోజనమని సర్పంచ్ మహలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసే చర్యలు ఏమాత్రం తీసుకోకపోవడంతో దళారులకు అమ్ముకోడంతో కౌలు రైతులు బస్తాకి రూ.400 నష్టపోతున్నారని జిల్లా అధికారుల తీరుపై సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ప్రతి గింజ ఆర్‌బికెల ద్వారా కొనుగోలు చేసి హమాలీ, రవాణా, గోనె సంచుల చార్జీలు, బ్యాంకు ఖాతాలలో జమచేసేవారని ఆమె గుర్తు చేశారు. ప్రభుత్వ తీరుపై చాలా మంది కౌలు రైతులు ఇక సాగు చేయలేమని ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

డ్రోన్స్ పరిజ్ఞానంతో మేలైన సాగు

వ్యవసాయాధికారి మాధవరావు



ముఖాముఖి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరంప్రతినిధి

డ్రోన్స్ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మేలైన వ్యవసాయం చేయొచ్చని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.మాధవరావు తెలిపారు. జిల్లాలో ఖరీఫ్ సాగు ప్రారంభం నేపథ్యంలో ప్రజాశక్తి జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని పలకరించింది. రాష్ట్ర ప్రభుత్వం సాగులో సాంకేతికతను జోడించేందుకు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కిసాన్ డ్రోన్ల పథకం గురించి పలు విషయాలను ఆయన వివరించారు.

జిల్లాకు ఎన్ని డ్రోన్‌లు మంజూరు అయ్యాయి

కిసాన్ డ్రోన్లను 50 శాతం సబ్సిడీపై గ్రామ స్థాయి వ్యవసాయ యంత్రాల బ్యాంకుల స్థాపన కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోంది. వ్యవసాయ యాంత్రీకరణ ఆర్‌కెవివై 2024-25 పథకంలో 42 కిసాన్ డ్రోన్లను మంజూరు చేయగా నిబంధనల మేరకు 38 డ్రోన్లను మంజూరు చేశారు. రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీ ద్వారా ఎంప్యానెల్ చేసిన రెండు డ్రోన్ మోడళ్లు డ్రోగో డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.9,80,000, విహంగ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.9,81,000కు ఆమోదం తెలిపినట్లు చెప్పారు.

యూనిట్ ఖర్చులో బ్యాంకు రుణం శాతం ఎంత

యూనిట్ ఖర్చులో 50 శాతం బ్యాంకు రుణంతో యూనిట్‌ను గ్రౌండ్ చేయడం తప్పనిసరి. డ్రోన్ యూనిట్స్ ఏర్పాటుకు ఐదుగురు సభ్యులు కలిగిన రైతు సిహెచ్‌సిలో సభ్యుల ఆమోదంతో ఒకరికి డ్రోన్ టెక్నాలజీ పైలట్‌గా శిక్షణ ఇస్తారు. 18 నుంచి 50 ఏళ్ల మధ్య వయసు కలిగి ఉండి ఇంటర్ అర్హత కలిగి ఉండాలి. సిహెచ్‌సి సభ్యులు కిసాన్ డ్రోన్ గ్రూప్ పేరు మీద బ్యాంకు ఖాతా తెరవాలలి. గ్రూపులోని ఇద్దరు సభ్యులు కన్వీనర్, కో-కన్వీనర్‌గా ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపాల్సి ఉంటుంది. కొనుగోలు, ఆర్డర్, డ్రోన్ యూనిట్ మంజూరు, బ్యాంక్ రుణం తదుపరి ధృవపత్రాలతో డ్రోన్ తయారీదారుకు కొనుగోలు కోసం ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపాల్సి ఉంటుంది.

సాంకేతిక ఆవిష్కరణలతో లాభాలేమిటి

నూతన సాంకేతిక ఆవిష్కరణలు, పరిజ్ఞానాన్ని ఉపయోగించి రైతులకు డ్రోన్లను ఎంతో లాభసాటిగా ఉంటాయి. తక్కువ పెట్టుబడి, తక్కువ సమయంలో మేలైన వ్యవసాయ సాగు పద్ధతులకు అనుగుణంగా పంట సాగు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా మేలు చేసేందుకే 80 శాతం రాయితీతో ఈ డ్రోన్స్ అందిస్తోంది. వీటిని రైతులు అందిపుచ్చుకోవాలి. డ్రోన్ ఖర్చులో 50 శాతం లబ్ధిదారుడు గ్రూపు వాటా చెల్లించాలి. డ్రోన్ ఖర్చులో మిగిలిన 50 శాతం బ్యాంకు రుణ మొత్తం నుంచి నేరుగా డ్రోన్ తయారీదారుకు చెల్లిస్తారు. రైతు సిహెచ్‌సి సభ్యులు వివరాలను ధృవీకరించిన తర్వాత గ్రామ వ్యవసాయ సహాయకులు సంబంధిత మండల వ్యవసాయ అధికారి అందుకున్న ధృవీకరణ చేసిన తదుపరి వ్యవసాయ సహాయ సంచాలకుల ద్వారా జిల్లా వ్యవసాయ అధికారి దరఖాస్తును కలెక్టర్ ఆమోదం నిమిత్తం సిఫార్సు చేస్తారు.

మండలాల వారీగా ఎన్ని గ్రూపులు ఉన్నాయి

జిల్లాకు 42 డ్రోన్ యూనిట్స్ ఏర్పాటుకు మంజూరు చెయ్యగా, ప్రస్తుతం 38 డ్రోన్లకు అనుమతి ఇచ్చారు. మిగిలిన నాలుగు గ్రూపులు ముందుకు రావాలి. ఇప్పటికే 12 డ్రోన్స్ ఏర్పాటు చేశాము. మరో 12 డ్రోన్స్ స్థానిక ప్రజాప్రతినిధులు సమక్షంలో పంపిణీకి సిద్ధం చేశాము. వాటిలో చాగల్లు మండలం-1, గోపాలపురం మండలం-1, నల్లజర్ల మండలం-3, రంగంపేట మండలం-1, ఉండ్రాజవరం మండలం-1, తాళ్లపూడి మండలం-1, గోకవరం మండలం-2, సీతానగరం మండలం-1, దేవరపల్లి మండలం-1 ఇలా మండలాల వారీగా పంపిణీ సిద్ధంగా ఉన్నాయి.

ముమ్మిడివరంలో ఎంఆర్‌పిఎస్ నాయకుల సమావేశం

ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పల్లెల్లో ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు సమాయత్తం కావాలని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎంఆర్ పిఎస్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ సామ్రాట్ మధు పిలుపు నిచ్చారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక తిళ్లమ్మ చెరువు గ్రామంలో ఆదివారం ఖండవిల్లి ఏలీయా అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సామ్రాట్ మధు మాట్లాడుతూ ఎంఆర్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కష్ణ ఆదేశాల మేరకు జూలై 7న జరిగే 31వ ఎంఆర్ పిఎస్ ఆవిర్భావ వేడుకలను గ్రామ, పట్టణ, డివిజన్, జిల్లా స్థాయి వరకు ఘనంగా నిర్వహించే విధంగా కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డాన్ సూరి, సవరపు భైరవ మూర్తి, ఎంఎస్ పి అధికార ప్రతినిధి నూటి కుర్తి సత్యనారాయణ, ఉండ్రాజవరపు కృష్ణమూర్తి, చెట్ల దుర్గారావు, సవరపు రాజు, ఆకుమర్తి మోహన్, లంకే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మండపేట పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ కు వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

అనుచిత వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి - యంత్రాంగం

సాక్షి ఛానెల్‌లో కొమ్మినేని శ్రీనివాసరావు నిర్వహించిన చర్చలో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వేశ్యల రాజధాని అంటూ వివిఆర్ కృష్ణంరాజు అనే పాత్రికేయుడు చేసిన అనుచిత వ్యాఖ్యలపై డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమలో టిడిపి మహిళా విభాగం నాయకులు ఖండించారు. దీనిపై పోలీస్‌స్టేషన్లలో ఆదివారం ఫిర్యాదుచేశారు.

మండపేట: అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టులు వివిఆర్.కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావు , సాక్షి ఛానల్ అధినేత భారతి రెడ్డి లపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదివారం మహిళలు మండపేట పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు వాకచర్ల వాసంతి, 4వ వార్డు కౌన్సిలర్ గుండు రామతులసి, 10వ వార్డు కౌన్సిలర్ శిరంగి జ్యోతి, 11వ వార్డు కౌన్సిలర్ కొవ్వాడ బేబి, 12వ వార్డు కౌన్సిలర్ మలసాని సీతామహాలక్ష్మి, 21వ వార్డు కౌన్సిలర్ చింతలపూడి దుర్గ తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం**: అమరావతిని వేశ్యల రాజధానిగా అభివర్ణించిన సాక్షి ఛానల్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అంగన్‌వాడీల సెక్రటరి మెండి కమల డిమాండ్ చేశారు. మండలానికి చెందిన పలువురు టిడిపి మహిళలు ఆదివారం స్థానిక పోలీసు స్టేషన్లో సాక్షి ఛానల్ పై ఫిర్యాదు చేశారు. వైసిపికి చెందిన కృష్ణంరాజు, సాక్షి ఎడిటర్ కొమ్మినేని శ్రీనివాసరావు మరియు ఛానల్ ఎండి భారతి రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు . అమరావతి వేశ్యల వృత్తి చేసుకునే వారితో నిండి ఉందని ఆ ఛానల్ డిబేట్లో అభివర్ణించడానికి వారు తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అర్ధాని శ్రీనివాసరావు తెలుగు మహిళలు మట్టపర్తి ఈశ్వరి, అత్తిలి ప్రసన్న, కురసాల శివ బాబు లతోపాటు పలువురు పాల్గొన్నారు. **రావులపాలెం**: రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగించాలని పోరాటం చేస్తున్న మహిళల మనోభావాలను దెబ్బతీసేలా చేసిన వ్యాఖ్యలపై టిడిపి మహిళా విభాగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అమరావతి ఉద్యమంలో భాగంగా నిలబడిన మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆదివారం రావులపాలెం పోలీస్ స్టేషన్ లో రావులపాలెం టిడిపి మహిళా నేతలు, మీడియా సంస్థ 'సాక్షి'కి చెందిన కొంతమంది, రీడర్ కొమ్మినేని శ్రీనివాసరావు, జర్నలిస్ట్ కృష్ణంరాజులు కలిసి అమరావతిని వేశ్య రాజధానిగా అభివర్ణించినట్లు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇలాంటి సంఘటనలు మున్ముందు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని టౌన్ సిఐ శేఖర్ బాబు ను కోరారు. **ఆలమూరు:** సాక్షి ఛానల్ లో డిబేట్ పేరుతో అమరావతి ప్రాంతాన్ని, అక్కడి మహిళలను కించపరుస్తూ అసభ్య వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టులు కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజులతో పాటుగా ప్రసారం చేసిన సాక్షి ఛానల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆలమూరు పోలీస్ స్టేషన్ లో ఆదివారం టిడిపి రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి దండంగి మమత ఫిర్యాదు చేశారు.

ఉత్తమ విద్యార్థులకు సత్కారం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ వైడి రామారావు మాట్లాడుతూ విద్యతోపాటు నైతిక విలువలను బోధించడం ద్వారా పిల్లలు ఉన్నత పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. నేడు విద్యార్థులు అన్ని రంగాలలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ దూసుకెళ్లడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఘనంగా సత్కరించి నగదు బహుమతులు అందజేశారు. అడబాల రత్న ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, ప్రసాద్ నాయుడు, సూర్యదేవర రామారావు, కాలా శ్రీను, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ఓం నమశ్శివాయ, విజయలక్ష్మి, సుబ్రహ్మణ్యం, రాజా పాల్గొన్నారు.

గ్రామోత్సవం లో పాల్గొన్న ఆలయ సహాయ కమిషనర్

సింహ వాహనంపై బాల బాలాజీ గ్రామోత్సవం

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి శ్రీబాల బాలాజీ స్వామి తిరు కళ్యాణ ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు ఘనంగా నిర్వహించారు. ఆదివారం సింహ వాహనంపై స్వామి వారి గ్రామోత్సవం నిర్వహించారు గ్రామోత్సవంలో కేరళ వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కేరళ కళాకారులు నృత్యాలు చేస్తూ వాయిద్యాలు వాయిస్తూ సందడి చేశారు. పూర్ణకుంభాలలో పవిత్ర జలాలను ఆలయ శిఖరముపై వేచి ఆలయ శిఖర సంప్రోక్షణ నిర్వహించారు పూర్ణహుతి రంగోలి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఇఒ సత్యనారాయణ రాజు కార్యక్రమాలు పర్యవేక్షించారు.

అమలాపురంలో యోగాభ్యసన

వృద్ధులకు యోగాసనాలపై శిక్షణ

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమంలో ఆదివారం వృద్ధులకు యోగాభ్యసనపై శిక్షణిచ్చారు. వివరాలు ఇవి..

అమలాపురం: రాష్ట్ర ప్రభుత్వం యోగా మాసోత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని అందరూ పాల్గొని కార్యక్ర మాలను విజయవంతం చేయాలని జెసి టి.నిషాంతి ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక మెట్ల సత్యనారాయణ రావు పార్కు నందు వయోవృద్ధుల యోగ అభ్యసన కార్యక్ర మాన్ని 45 నిమిషాల పాటు స్థానిక ఎంఎల్‌ఎ అయితా త్తుల ఆనంద రావు, స్థానిక ప్రజాప్రతి నిధులతో కలిసి నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ కె.మాధవి, కలెక్టరేట్ ఎఒ కాశీ విశ్వేశ్వర రావు, ఆయుష్ వైద్యులు, తహశీల్దార్ అశోక్ కుమార్, పుర పాలక సంఘ కౌన్సిలర్లు తదితరులు పాల్గొ న్నారు. **రామచంద్రపురం**: పట్టణంలోని కృతివేంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో వయోవద్ధుల యోగ అభ్యసన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ అఖిల పాల్గొని ప్రసంగించారు. యోగ పార్కులు దీర్ఘకాలిక సమాజ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని యోగా పార్కుల అభివృద్ధికి చర్యలు కొనసాగుతున్నాయన్నారు. అంత ర్జాతీయ యోగ దినోత్సవం ప్రపంచ వ్యాప్త ఆరోగ్య సంరక్షణ ఉద్యమంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం, ఎంపిడిఒ పద్మా వతి, పిఒపిఆర్డి సెలట్ రాజు, ఓం శాంతి యోగా గురువులు పెద్ద ఎత్తున వయోవద్ధులు పాల్గొన్నారు.

గ్రంథాలయ అధికారిని నియమించాలి

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు గ్రంథాలయానికి గ్రంథాలయాధికారిని నియమించాలని స్థానికులు కోరుతున్నారు. ఇక్కడ పనిచేసిన గ్రంథాలయ అధికారిని నిడదవోలు గ్రంథాలయానికి బదిలీ చేశారన్నారు. దీంతో ఈ ఏడాది చాగల్లు శాఖా గ్రంథాలయంలో పిల్లలకు వేసవి విజ్ఞాన క్లాసులు నిర్వహించలేదన్నారు. గ్రంథాలయంలో పత్రికా విభాగం గ్రంథాలయంలో స్వీపర్‌గా పనిచేస్తున్న వ్యక్తికి బాధ్యతలు అప్పగించారన్నారు. శాశ్వత గ్రంథాలయ అధికారిని నియమించాలని చదువరులు కోరుతున్నారు.

ప్రమాద ఘటనలో నుజ్జయిన టిప్పర్ లారీ

టిప్పర్‌ను ఢీకొన్న లారీ

ప్రజాశక్తి - కొత్తపేట

కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలో ఆదివారం టిప్పర్ లారీని మరో లారీ ఢీకొన్న సంఘటనలో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు కథనం ప్రకారం మందపల్లి చిన వంతెన వద్ద ముందు వెళ్తున్న ఇసుక లారీ ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో వెనుక వస్తున్న మరో లారీ ఢీకొంది.ఈ ప్రమాదంలో లారీడ్రైవర్ క్యాబిన్ లో ఇరుక్కు పోవడంతో స్థానికులు కాపాడారు. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరక్క పోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఇసుక లారీల అతి వేగంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రయాణికులు, స్థానికులు భయాందోళన చెందుతున్నారు. రోజుకు ఎన్ని ట్రిప్పులు వేశామనే ధ్యాసే తప్ప, సురక్షిత ప్రయాణం గురించి వారు ఏమాత్రం ఆలోచించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి లారీల అతివేగానికి బ్రేకులు వేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

33వ రోజుకు ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - పెద్దాపురం

సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 33వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మెలో ఇంజినీరింగ్ కార్మికులు నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సుంకర నాగేశ్వరరావు మాట్లాడుతూ 33 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు. ఎన్నో ఏళ్లుగా తాము విధులు నిర్వహిస్తున్నా తమకు వేతనాలు పెంచడం లేదన్నారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, తమ వేతనాలను పెంచాలని, తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బాసిన భద్రరావు, వాకాడ భాస్కరరావు, ఆకుల రామకష్ణ, అయ్యప్ప స్వామి, కె.వెంకటరమణ, ఒ.సోనియా, ఎన్.సూర్య ప్రకాష్, పి.ప్రశాంత్, ఎస్ కె బషీర్, మహపాతిన పాపారావు తదితరులు పాల్గొన్నారు.

ఎపి ప్రాక్టీసింగ్ అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - రామచంద్రపురం

విజయవాడలో ఎపి ప్రాక్టిసింగ్ అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గం ఆదివారం ఎన్నిక జరిగింది. సొసైటీ జనరల్ సెక్రటరీ బెజవాడ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, కనిగిరి వెంకట రంగారావు వివరాలు ఒక ప్రకటనలో తెలిపారు. బెజవాడ బార్ అసోసియేషన్ నందు ఎపి ప్రాక్టిసింగ్ అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ, కాకినాడ జిల్లా, పిఠాపురం బార్ న్యాయవాది బొలిశెట్టి గౌరీ మని ప్రెసిడెంట్‌గా, చోడవరం బార్ న్యాయవాది వెంకట్రావు, రామచంద్రపురం బార్ నుంచి న్యాయవాది చిన్నం వీరెడ్డి వైస్ ప్రెసిడెంట్‌లుగా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా విశాఖ బార్ న్యాయవాది చక్రవర్తి, సెక్రటరీలుగా పార్వతీపురం బార్ సభ్యుడు కె.నవీన్, సోంపేట బార్ సభ్యుడు బమ్మిడి రాజశేఖర్, జాయింట్ సెక్రటరీలుగా తుని బార్ సభ్యుడు సూర్య ప్రకాష్, వేణు గోపాల్, ట్రెజరర్‌గా గొర్లె అప్పారావు, మెంబర్లుగా నందిగామ బార్ న్యాయవాది యరగొర్ల రామారావు, బెజవాడ బార్ సభ్యులు వరలక్ష్మి, ముద్దాడ ఎన్నికై నట్లు రంగారావు ప్రకటించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన చిన్నం వీరెడ్డిని సహచర న్యాయవాదులు, రామచంద్రపురం న్యాయవాదులుఅభినందించి సన్మానించారు.

మహారాజశ్రీ రాజమహేంద్రవరం ప్రిన్సిపల్ సీనియర్ కోర్టు వారి దివ్య సముఖమునకు
ఐ.పి.నెం.7/2025

Between:
మారిన రత్తయ్య ...పిటిషనరు
మరియు
పరిమి వెంకట రామకృష్ణ వగైరా ...రెస్పాండెంట్‌లు
1. పరిమి వెంకట రామకృష్ణ, తండ్రి లేట్ సూర్యరావు, హిందూ, వయస్సు 49, డోర్ నెం.12-113, రఘదేవపురం, సీతానగరం మండలం
2. మల్లి వెంకటేశ్వర రావు, తండ్రి, లేట్ వీర్రాజు, హిందూ, వయసుస 55, డోర్ నెం. 11-71, రఘుదేవపురం, సీతానగరం మండలం

మీ పై దాఖలు అయిన పై నెంబరు పిటీషను లో మీలో 1వ వారిని ఇంసాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని మరియు 2వ పార్టీ వారి పేరున 1వ పార్టీ వారు ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని గురించి వ్రాసిన దస్తావేజు రద్దు చేయమని పై నెంబరు పిటీషను దాఖలు చేసి ఉన్నారు. కావున ఇందు మూలముగా తెలియచేయునది ఏమనగా మీ హాజరు నిమిత్తము వాయిదా **ది.వి.02-07-2025**వ తేదీన అయి ఉన్నది. కావున మీరు ఆ రోజు ఉదయం **10.30** ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ అభ్యంతరములు ఏమైన ఉన్న యెడల తెలుపు కోవలసినదిగా తెలియ చేయటమైనది. అట్లు హాజరు కాని యెడల పై పిటిషను మీ పరోక్షమున తీర్మానించ బడునని తెలియచేయడమైనది. ఈ ప్రకటన కోర్టు వారి ఆర్డర్ పై జారిచేయబడినది.

SCHEDULE

East Godavary District, Seethanagaram Mandalam and Seethanagaram Sub-D, RAghudevapuram grama panchayat and village R.S.No. 96-IB, extent AC.0.25 cts = 0.101 Hectares of land and bounded by
EAST:- Land of Pydi Venkata Rama Rao and Medasani Ramachandra Rao and others
SOUTH:- Land of Parimi Somamma, Parimi Ramachandra Rao and others
WEST:- Land of Yallamanda Sesharatnam & otehrs
NORTH:- Road
Within the above boundaries an extent of Ac.0.25 cts land with all easementary rights

రాజమహేంద్రవరం
ది.08-06-2025
కే.వి.ఎస్.సూర్యనారాయణ
అడ్వకేట్,రాజమహేంద్రవరం
సెల్ .9441475573

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-I ADDL CHIEF JUDGE: C.C.C. AT: SECUNDERABAD
O.P. No. 17 of 2024

Between:
Smt. Oleti Lakshmi @ Laxmi ...Petitioner
AND
Mr. Mungamuri Mahesh & Others ...Respondents

To.
1. M/s. MOZO TOURS AND TRAVELS, Rep. by its Prop: Suresh Udayagiri S/o Not known to the Petitioner Aged: Major, Occupation: Business, (Owner of the crime vehicle)
Permanent Address:
D/o. 4-4-024, Kaki Street, Yanam, Pondicherry, A.P. -533 464.

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No. 2) for compensation of Rs.3,00,000/- and the same is posted for your appearance on 18.06.2025.

You are advised to appear on 18.06.2025 at about 10.30 a.m. before the said Court either in person or through an Advocate failing which, the case will be decided ex parte.

(BY THE ORDER OF THE COURT)
K.S. JAYA BABURAO
G KRISHNA
Advocates
Counsel for Petitioners
Off: # 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic, Dwarakadas Colony, Begumpet, Hyderabad-16.
Cell: 9490132456.

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు
I.A. No. 982/2024 in A.S. No. 195/2017

Between:
మల్లిపూడి మల్లేశ్వరి (లేటు) మరియు వగయిరాలు
-పిటీషనర్లు / ప్రపోజ్డ్ పార్టీస్
AND
కోల సత్యనారాయణ
మరియు వగయిరాలు **-రెస్పాండెంట్లు**
2వ రెస్పాండెంటు:
దేవిశెట్టి వెంకట సుబ్బలక్ష్మి, W/o. శివ రామకృష్ణ, వయస్సు 41 సం॥లు, సాయిబాబా టెంపుల్ స్ట్రీట్, కర్ణంగారి సెంటర్, అశోక్‌నగర్, కాకినాడ.

పై నెంబరు పిటిషన్‌లో 2వ రెస్పాండెంటుకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిమార్లు నోటీసులు పంపించినను తీసుకొనక బుద్ధిపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. సదరు 2వ రెస్పాండెంటు హాజరు నిమిత్తం **ది. 30-6-2025వ సం॥ తేదీన వాయిదా వేసియున్నారు. మీరు ఆరోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియచేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)
N.రామదాసు
పిటిషనరు తరపు అడ్వకేటు
కాకినాడ, సెల్: 9848012195

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు
I.A. No. 983/2024 in A.S. No. 195/2017

Between:
మల్లిపూడి మల్లేశ్వరి (లేటు) మరియు వగయిరాలు
-పిటీషనర్లు / ప్రపోజ్డ్ పార్టీస్
AND
కోల సత్యనారాయణ
మరియు వగయిరాలు **-రెస్పాండెంట్లు**
2వ రెస్పాండెంటు:
దేవిశెట్టి వెంకట సుబ్బలక్ష్మి, W/o. శివ రామకృష్ణ, వయస్సు 41 సం॥లు, సాయిబాబా టెంపుల్ స్ట్రీట్, కర్ణంగారి సెంటర్, అశోక్‌నగర్, కాకినాడ.

పై నెంబరు పిటిషన్‌లో 2వ రెస్పాండెంటుకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిమార్లు నోటీసులు పంపించినను తీసుకొనక బుద్ధిపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. సదరు 2వ రెస్పాండెంటు హాజరు నిమిత్తం **ది. 30-6-2025వ సం॥ తేదీన వాయిదా వేసియున్నారు. మీరు ఆరోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియచేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)
N.రామదాసు
పిటిషనరు తరపు అడ్వకేటు
కాకినాడ, సెల్: 9848012195

మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
(మైనర్లు అయిన కొంగరపు దేవి వీర వెంకట కార్తిక్, వయస్సు 14 మరియు కొంగరపు దేవి శివ సూర్య కౌషిక్, వయస్సు 9 కొరకు)
G.O.P. No. 48/2025

Between:
1) Kongarapu Manikanta Madhavi
2) Kongarapu Devudamma
...Petitioners
AND
Nil ***...Respondents***

పై నెంబరు గార్డియన్ గ్రంధమును మైనర్లు యిన కొంగరపు దేవి వీర వెంకట కార్తిక్ మరియు కొంగరపు దేవి శివ సూర్య కౌషిక్ వారి యొక్క అభివృద్ధి మరియు చదువు, పోషణ కొరకు ఈక్రింది షెడ్యూలు ఆస్తిని విక్రయించుటకు అనుమతులు కోరుచూ పిటిషనర్లు దాఖలు చేసియున్నారు. పై గ్రంధములో ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల **ది. 23-6-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపవలసిందిగా యావన్మందికి తెలియజేయడమైనది.

ఆస్తి వివరములు
East Godavari District, Rajanagaram Mandal, Rajanagaram Sub Registrar Office, Lalacheruvu Grama Panchayathi, Palacherla Revenue Village, R.S. No. 489/1, full extent of Ac. 4-01 cents in eastern side Ac. 1-96 cents in northeast (Easanyam) side Ac. 1-00 cents land devided into Plots, obtained approved plan from Palacherla Panchayathi vide P.R. No. 26/1984 dated 28-09-1984, Plot No. 14, in an extent of 272 sq.yds, Plot No. 15 in an extent of 380 sq.yds in total an extent of 652 sq.yds as per the measurements its comes to an extent of 622 sq.yds of site.

1st Item : 177 sq.yds of site and RCC Building bearing D.No. 3-412/1 therein bounded by:
EAST: 32-5 feet Road. **SOUTH:** 48-5 feet Item No.2 **WEST:** 32-5 feet site belongs to Vulling Tata Rao in this Plot. **NORTH:** 48-5 feet site belongs to Itte Narasimha Rao in this Plot.
Within the above boundaries 177 sq.yds of site.

2nd Item: 28 Sq.yds of vacant site bounded by:
EAST: 5-0 feet Road. **SOUTH:** 51-5 feet Road. **WEST:** 5-0 feet site belongs to Vulling Tata Rao. **NORTH:** 48-5 feet Item No.1
Within the above boundaries in an extent of 28 sq.yds of site undevided joint 1/2 share along with Itte Narasimha Rao, in an extent of 14 sq.yds of vacant site, in total two items an extent of 191.3 sq.yds of site and RCC building bearing D.No. 3-412/1 therein and its doors, windows, roof, electricity service connection, all tools therein and all easementary rights, water sources etc.,

పాలెపు అప్పారావు
రాజమండ్రి **కె.విష్ణుప్రియ**
8-6-25 అడ్వకేట్స్, రాజమండ్రి